
వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 14-05-2026


## తెలంగాణ వ్యాప్తంగా 73 వేలమంది విద్యార్థుల జీవితాలతో చేలగాటం.

- నీట్-2026 పేపర్ లీకేజీతో దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం.
- మాఫియాల చేతుల్లోకి పరీక్ష వ్యవస్థ!
- బాధ్యుల పై సిబిఐ, పారదర్శకంగా విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.




3



ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పరిస్థితిపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటిపైనే ఆధారపడి జీవిస్తున్న తాడ్వాయి మండల రైతులకు ప్రాజెక్టుల నిర్లక్ష్యం పెద్ద సమస్యగా మారిందని చెబుతున్నారు. రైతు ప్రభుత్వమని ముఖ్యమంత్రి చెబుతున్నా, జిల్లా మంత్రి రైతుల పక్షపాతి అంటున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. చెరువులు, ప్రాజెక్టుల మరమ్మత్తులపై అధికారులు దృష్టి సారించడం లేదని ఆరోపిస్తున్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం ఎందుకో..?

### అడవికి వదిలేసిన బయ్యక్కపేట చక్కరతోగు ప్రాజెక్టు

- బయ్యక్కపేట చక్కరతోగు నుంచి కాంబోజ చెరువు వరకు రైతుల ఆవేదన
- కాకతీయుల కాలం నాటి కాంబోజ చెరువుకు మరమ్మత్తులే లేవని రైతుల ఆరోపణ
- గతిమోక్షం లేని గౌరారం ప్రాజెక్టు పనులు
- ఒక్కో ప్రాజెక్టు కింద 1500 నుంచి 3000 ఎకరాల వరకు సాగుభూములు
- సంబంధిత శాఖల నిర్లక్ష్యంతో వ్యవసాయం కుంటుపాటు



2

ఏటూరునాగారం క్రైం, డీడీ9 వార్త, మే 13:

## బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయాలి



4

క్యాబినెట్ నుండి మంత్రి బండి సంజయ్ ను బర్త్ రఫ్ చేయాలి.

## అశ్వారావుపేటకు హార్టికల్చర్ కళాశాల తీసుకొచ్చిన ఎమ్మెల్యే జారె

ఎన్నికల హామీ నిలబెట్టుకున్న ప్రజాపెన్నిధి

4






## ప్రభుత్వ బోరు ప్రవేటు వ్యక్తి వినియోగం

నోటీసులు జారీ చేసిన పంచాయితీ కార్యదర్శి

4





# సాగు నీటి ప్రాజెక్టులపై.. నిర్లక్షమెందుకో,,,?!!

- **బయ్యక్కపేట చక్కరతోగును అడవికె వదిలెను,,,**
- **కాకతీయులు నిర్మించిన కాంబొ జ చెరువుకు మరమ్మత్తేది,,?**
- **గతీమోక్షం లేని గౌరారం ప్రాజె క్టు పనులు,,,**
- **ఒకొక్క ప్రాజెక్టుకిందఆయకట్టు**
- **భూములు 25వందలనుంచి 3,వేల ఎకరాలసాగు,,,**
- **సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోక,,,**
- **కాంబోజ చెరువైతె 500 ఎకరాలె మండల కేంద్రానికి కూతవేటు దూరమె,,,**
- **వ్యవసాయం కుంటుపడటం,భూములు బీళ్లుగా,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త మే 9**

ములుగుజిల్లాలోని ఏజెన్సీ గ్రామాలలోగల సాగునీటిప్రాజెక్టులపై నిర్లక్షమెందుకో,,? అనిరైతులు ప్రశ్నిస్తున్నారు, తాడ్వాయి మండలమె వ్యవసాయ సాగుబడిపై ఆదారపడి ఉంది అలాంటిది ఈగ్రామాలలోని ప్రాజెక్టులు చెరువుల మరమ్మత్తులను పట్టించుకోవడం లేద నె విమర్శలు అధికారులపైన వస్తున్నాయి మాదిరైతు ప్రభు త్వమని ముఖ్యమంత్రి చెబు తున్నారు జిల్లా మంత్రికూడ రైతులపక్షపాతని అధికారులు చెరువులు ప్రాజెక్టుల పనులను మాదృష్టికి తేవాలని ఆదే శిస్తున్నారు ఇందులొ ఎవరు పట్టించుకోవడం లేదొ వాల్లెతేల్చుకోవాలని రైతులు అంటున్నరు, తాడ్వాయి మండలంలోని బయక్కపేట చక్కెరతో గుప్రాజెక్టు మత్తడిబాగాలేదు,,తూముకూడ మరమ్మత్తు,,కాలువను పాతదాన్ని రిపేరు చేయలని అధికారులు,,కొత్తది చేయలని రైతులు ఇద్దరి మద్యన పనులు కొలిక్కిరాక ప్రాజెక్టును వదిలేసెను దీనికింద 1500 ఎకరాల భూములు ఉన్నవి, 500 వరకుసాగుబడి లొ ఉన్నవి అవికూడ వర్షాదా రంపైనె కూలిలకు పనులులేవు వ్యవసాయం కుంటుపడింది,

**కనుచూపుమేరలొ కాంబోజ చెరువు మరమ్మత్తులు లేవు!!**

మండలకేంద్రానికి కనుచూపు మేరలోనె మండలకేంద్రానికి కూతవేటులొ ఉంది ఎంపిడి ఒ ,ఎంపి ఈ ఒ ఎస్సై ,,స్పెషల్ ఆపీసర్ గాని చూడరు రైతులు సమస్యను తెలిపినఅక్కడె వదిలేసె,,పత్రికల్లొ ఈచెరువు గురించి వార్తవచ్చిన చదివి వదిలేసెను ఆయకట్టు భూములు సుమారు 500 ఎకరాలు ఉంటాయని రైతులు తెలిపారు చెరువును కాకతీయుల కాలంలొ నిర్మించినట్లు తెలిపెను కాని తూములీకేజితొ నీళ్లు బయటకు వృథాగపోతవి కట్ట మరమ్మత్తు,,కాలువలు రిపేరు ఉన్నవి ఈచెరువు సమస్యపై డిడి9వార్త దినపత్రికలొకథనం ప్రచురితమైంది, కాకతీయుల చెరువుకుమరమ్మత్తులుకరువు అని మార్చిలొసంబందిత శాఖఉన్నదధికారులు సందర్శి చారు పరశీలించి మే,జూన్ లొపల పనులు చేయించవలెను అనిపోయరు ఇప్పటికి జాడలేరు పనులైతెనె పంటల సాగు ఉంటుంది తహశీల్దార్ సురేష్ బాబు,,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తనసిబ్బందితొ వర్షంలొ తడుస్తు వచ్చారు రైతులతొ కలిసి ఇసుకబస్తాలను తుములొ వేయించి నీళ్లుపోకుండ పనులు జరిగాయి ఎంతకష్టమొప్రజలకు రైతులకు తెలుసు ఆ ఇద్దరు అధికారులు, సిబ్బంది రైతులు చెరువు తెగి పోకుండా కాపాడారు,



**గతీమోక్షంలేని గౌరారం ప్రాజె క్టు పనులు,,,!!**

మండలంలోని బీరెల్లి రంగాపురం వెల్లెదారిలొ నర్సపురం సమీపంలొ పెద్దవాగు ఉంటుంది కాటాపురం,నర్సపురం,పంబాపురం జెగ్గారం దామెరవాయి, ఐలాపురం నేతకానిగుంపు ఈగ్రామాలరైతులు ఈవాగునీటి పైనె వ్యవసాయం చేస్తున్నది

నర్సాపురం 12 ఎకరాలు పంబాపురం 500 ఎకరాలు ఐలాపురం 100 ఎకరాలు, దామెరవాయి 150 ఎకరాలు, కాటాపురం 200 ఎకరాలభూములకు నీళ్లు అందుతాయి అధికారులు పట్టించుకోరు ప్రాజెక్టు ను ఎత్తుపెంచాలె, కాలువలు షట్టర్ రిపేరుచేయాలె ఇప్పటి కి ఏమిలేవు వర్షాకాలం వచ్చినది.



# గిరిజన నిరుద్యోగ యువతకు వృతి నైపుణ్య శిక్షణకు ప్రతిపాదనలు సమర్పించాలి

- **రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్**

**భద్రాచలం, మే 13 డిడి9 వార్త**

నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణలు అందించి జీవనోపాధి పెంపొందించుకోవడానికి

గ్రామ పంచాయతీలు, తండాల వారీగా యువతను గుర్తించడానికి సంబంధించిన ప్రతిపాదనలు సోమవారం నాటికి సమర్పించాలని రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ ఐటీడీఏ పీవోలను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఐటీడీఏల వారీగా గిరిజన యువతి యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా

రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ ఐటిడిఏ వైటిసి ద్వారా నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు వివిధ రకాల వృత్తి నైపుణ్యాల శిక్షణలు, ఉచిత వసతి సౌకర్యాలు కల్పించి అందించడానికి అనువుగా ఉండే భవనాలను గుర్తించాలన్నారు. ప్రతి ఐటీడీఏకు 2300 యువతీ యువకులకు అప్పరేల్ మేడ్ అండ్ హోం ఫర్నిచర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 400, బ్యూటీ మరియు వెల్నెస్ 250, అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 750, అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 250, టూరిజం మరియు హాస్పిటలిటి 400, నిమ్స్ ఎమ్మెస్ ఎం ఇ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 250 మంది గిరిజన యువతి యువకులకు తప్పనిసరిగా నైపుణ్యాల శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఏజెన్సీ మండలాలలోని గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను సంబంధిత మండల అధికారులు అలాగే లోకల్ రిప్రజెంటేటివ్ పర్సన్లను ఎంపిక చేసుకొని నిరుద్యోగులైన యువతను గుర్తించి తప్పనిసరిగా శిక్షణలు అందించే విధంగా దానికి సంబంధించిన ప్రతిపాదనలతో పాటు వైటీసీలలో మైనర్ రిపేర్లకు సంబంధించిన వివరాలు కూడా సిద్ధం చేయాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని ఐటీడీఏ పరిధిలోని వైటీసీలలో తప్పనిసరిగా యువతీ యువకులకు స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వైటీసీలు అందుబాటులో లేని చోట ప్రవేట్ భవనాలను గుర్తించి శిక్షణలు అందించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వైటిసి ఇంచార్జ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించిన-మండల వ్యవసాయ అధికారి సతీష్

**డిడి9వార్త / పెద్దపల్లి మే 14:**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ అధ్యక్షతన జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట శాస్త్రవేత్త డాక్టర్ జి స్వాతి మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి రైతుల వద్దకే శాస్త్రవేత్తలు అనే నినాదంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పిస్తూ పండించే పంటను ఏ విధంగా పండించాలో, పండించే పంటకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పంట వేసిన నుండి పంట చేతి కందే వరకు పంటను ఏ పద్ధతిలో పండించాలో, ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి శాస్త్రవేత్త డాక్టర్ జి స్వాతి రైతులకు కొన్ని ముఖ్యమైన సలహాలను సూచించడం జరిగింది. ముఖ్యమైన సలహాలు 1) పంటకు యూరియా వాడకం తగ్గించాలని, నాను ఎరువులు వాడాలని పంట మార్పిడి పాటించాలని మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు మాత్రమే సాగు చేయాలని, సాగు నీటిని ఆదా, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించాలని మనం పండించే పంటకు ఏ కాలంలో ఎలాంటి మందులు వాడాలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అలా పద్ధతులు పాటించినప్పుడే మనకు అనుకున్న విధంగా పంట చేతికి వస్తుందని పంటకు ఎలాంటి నష్టం కలగదని శాస్త్రవేత్త డాక్టర్ జి స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సతీష్, ఏ ఈ ఓ ఎన్ హరీష్, డాక్టర్ జి స్వాతి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం

**భద్రాచలం , మే 13 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారికి బుధవారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్య కల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



# నీట్ యూజీ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- **ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రటరీ కొప్పుల రవీందర్.**

**భద్రాచలం, మే 13 డిడి9 వార్త**

కేంద్ర ప్రభుత్వం వైఫల్యం తోనే నీట్ పరీక్ష రద్దయి 22 లక్షల మంది విద్యార్థుల ఆశలు నిరాశలయ్యాయని ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రెటరీ కొప్పుల రవీంద్ర అన్నారు. దేశంలో పరీక్షల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రల హక్కులను హరించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి పరీక్షలు నిర్వహణ ఇవ్వడంతో పారదర్శకత లోపించి వరుసగా పేపర్ లీక్ అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో 2024 లో జరిగిన నీట్ నెట్ పరీక్షల పేపర్ లీకులకు కారణంగా పరీక్షలు రద్దు అయి వాటినీ మళ్లీ వరుసగా పేపర్ లీకులు జరగడంతో విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. నేటి పరీక్షలకు అత్యధిక పేద మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆశతో హాజరై తమ భవిష్యత్తుపై కలలుగంటున్న సమయంలో పేపర్ లీక్ పేరుతో రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. దీనికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న బిజెపికి విద్యార్థులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ఘటన లక్షలాది మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు కారణమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కేంద్రం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగేష్ ,బన్నీ సాయి, తరుణ్ ,విగ్నేష్ ,రవి ,వెంకటేశ్వర్లు, సతీష్ ,రమేష్ ,కుమార్, వేణు, నందు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్-2026 పేపర్ లీకేజీతో దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది

# విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

- **తెలంగాణ వ్యాప్తంగా 73 వేలమంది విద్యార్థుల జీవితాలతో చేలగాటం.**
- **మాఫియాల చేతుల్లోకి పరీక్ష వ్యవస్థ!**
- **బాధ్యుల పై సిబిఐ, పారదర్శకంగా విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.**
- **పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను పూర్తిగా ప్రక్షాళన చేయాలి.**
- **ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ -మద్దెల దినేష్.**




**డిడి9వార్త / రామగుండం మే 14:**

దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష రద్దు కావడం కేవలం ఒక పరీక్ష వైఫల్యం మాత్రమే కాదు, ఇది దేశ పరీక్షా వ్యవస్థ ఎంతగా మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోయిందో చూపించే ఘటన అని విద్యావేత్తలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని 'డిజిటల్ ఇండియా', 'పారదర్శక పాలన' అంటూ కేంద్రం ప్రచారం చేసుకుంటున్నా, అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్షల భద్రతను కాపాడటంలో మాత్రం పూర్తిగా విఫలమైందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కేంద్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసారు.అనంతరం అయిన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే (NEET2026) పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దారుణమైనదని , రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి ఈ లీక్ నెట్‌వర్క్ బయటపడినట్లు సమాచారం వచ్చిందని,వాట్సాప్ , టెలిగ్రామ్ ద్వారా ప్రచారం అయ్యాయని, తర్వాత అసలు ప్రశ్నాపత్రంతో వాటిలో 100కు పైగా ప్రశ్నలు మ్యాచ్ అయ్యాయని ఆరోపణలు వచ్చాయని, పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అయిన డిమాండ్ చేశారు.దేశంలో ఇప్పటికే కార్పొరేట్ విద్యా వ్యవస్థ, కోచింగ్ మాఫియా భారంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులపై ఇది మరో మోసపూరిత కుంభకోణం అని అన్నారు. పరీక్షకు ముందు ప్రశ్నాపత్రం బయటకు రావడం, అనేక ప్రశ్నలు అసలు పరీక్షతో సరిపోవడం, తదనంతరం పరీక్ష రద్దు వరకు వెళ్లడం దేశ పరీక్షా వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి గురైందని స్పష్టం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయన్నారు . పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రనక, పగలనక కష్టపడి చదివి పరీక్షలు రాస్తుంటే, డబ్బు, అవినీతి, కోచింగ్ మాఫియా, రాజకీయ జోక్యంతో కొందరికి ప్రశ్నాపత్రాలు చేరడం అత్యంత ప్రమాదకర పరిస్థితి అని ధ్వజమెత్తారు. ఇది కేవలం పేపర్ లీక్ కాదని, విద్యార్థుల భవిష్యత్తును అమ్ముకునే విద్యా వ్యాపార మాఫియా కుట్రలో భాగం అని ఆరోపించారు.నీట్ 2026 పేపర్ లీకేజీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సమగ్ర విచారణ & సిబిఐ విచారణ జరపాలని, లీకేజీకి పాల్పడిన మాఫియా, మరియు అధికారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఎన్టీఏ లో జరుగుతున్న అవినీతి, నిర్లక్ష్యం, ప్రైవేటీకరణ ధోరణులపై పూర్తిస్థాయి ప్రక్షాళన చేపట్టాలని, విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేలా బలమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కోచింగ్ కార్పొరేట్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణలు విధించాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్టంలోనే 73వేల మంది విద్యార్థులు జీవితాలు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఈ కుంభకోణం వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా,వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శిక్షించాలి, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకరావాలని డిమాండ్ చేసారు.సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును కాపాడాలని అన్నారు.నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని దినేష్ డిమాండ్ చేసారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

- **విద్యావారోత్సవాల వర్క షాపులో ఎంఈఓ దామాల పుల్లయ్య**

**బోనకల్,మే13,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో విద్యావారోత్సవాలలో భాగంగా మండలం లోని గ్రామ సర్పంచ్ లకు ఎంఈఓ రామాల పుల్లయ్య ఆధ్వర్యంలో వర్కుషాప్ నిర్వహించడం జరిగింది,తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాల నిర్వహణ,మౌలిక సదుపాయాల పర్యవేక్షణ బాధ్యతలను సర్పంచులకు అప్పగించినట్లు ఆయన వారికి తెలియజేశారు, సర్పంచ్లు మధ్యాహ్న భోజనం నాణ్యత,విద్యార్థుల నమోదు పెంపు (బడిబాట), పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలపై సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించి తరచూ పాఠశాలలను సందర్శిస్తూ పాఠశాలల భాలోపేతం చేయాలనీ స్థానిక ప్రజాప్రతినిధులకు క్లుప్తంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ సర్పంచ్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేజీబీసీ ఎస్ఓ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.





# అశ్వారావుపేట నియోజకవర్గం లో పలు శుభ కార్యక్రమాలు లో పాల్గొన్నా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం...

**అశ్వారావుపేట:మే 13(డిడి9వార్త)**

ములకలపల్లి మండలంలోముత్యంపాడు (గ్రామం) లో గ్రామస్థులు ఆహ్వానం మేరకు శ్రీ సీతాల పరమేశ్వరి నాభిశిల బోడ్రయి మరియు గ్రామదేవత ముత్యాలమ్మ తల్లీ,పోతురాజు స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్నా జిల్లా బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం గారికి పూర్ణకుంభం తో మంగళ వాయిధ్యాలతో ఘనా స్వాగతం పలికి ఆహ్వానించారు అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నా సోయం వీరభద్రం గారు ముత్యంపాడు గ్రామం లో దేవాలయం అభివృద్ధి నిమిత్తం 10,116/ రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అంధజేసిన సోయం వీరభద్రం మట్లాడుతు స్వామి వార్ల దివ్య ఆశీర్వాదలు సమస్త ప్రజనికం పైన ఉండాలి ఆకాంక్షిచారు ములకలపల్లి మండలం రాజపురం గ్రామం లో బోగ్గం ప్రసాద్ అరుణ దంపతుల కుమారుడు జంపన్నకవితల వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వధించానుఅశ్వారావుపేట ( మండలం) బండారుగుంపు (గ్రామం) లో నారం నాగేశ్వరరావు కవిత దంపతుల కుమార్తే ఓణీల అలంకారణ వేడుక కార్యక్రమంకి హాజరు అయ్యి చి" హరినాదేశ్వరి నీ ఆశీర్వధించానుదమ్మపేట (మండలం) (అంకంపాలెం) గ్రామం లో తాటి హనుమంతురత్తమ్మ దంపతుల



కుమారుడు గణేష్ఐశ్వర్య ల వివాహంకి హాజరు అయి నుతన ఆశీర్వధించాను ఈ కార్యక్రమం లో మాజీ ZPTC పైడీ వెంకటేశ్వరరావు,సర్పంచ్ కల్లూరి కిషోర్,అడపా నాగేశ్వరరావు పామర్తి వెంకటేశ్వరరావు,వాడే శేషగిరి,ఆదివాసి నాయకుడు వూకే రవి, తాటి. రాజబాబు,కుంజ రాజబాబు,మడివి. రాంబాబు,మడకం శ్రీను,కుంజా రాజమ్మ, తాటి ప్రవీణ్,పొడియం శ్రీను,కనితి చిట్టిబాబు,పొడియం వెంకటేష్ ,యువనేత తాటి రమణ జగన్ , సున్నం రామలక్ష్మయ్య,జుజ్జురి వెంకన్నబాబు,బొల్లుకొండ చెన్నారావు,కోనకల్ల శ్రీనివాసరావు,బైటా ధర్మారావు,కురం శ్రీను కోర్సా చెన్నారావు మాడి ముత్యాల రావు,సున్నం వీరస్వామి మరియు గ్రామ పెద్దలు,మహిళ సోధర సోధరి మణీలు,భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు



# వృద్ధాశ్రమానికి 'నవ లిమిటెడ్' చేయూత

- భద్రాచలం సరోజ వృద్ధాశ్రమానికి గృహోపకరణాల పంపిణీ
- సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ చేతుల మీదుగా పంపిణీ

**భద్రాచలం , మే 13 , డిడి9 వార్త**

నవ లిమిటెడ్ పాల్వంచ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా మానవత్వాన్ని చాటుకుంది. భద్రాచలంలోని మానవసేవ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న 'సరోజ వృద్ధాశ్రమానికి' అవసరమైన వంట సామాగ్రి, మంచాలు, పరుపులు తదితర గృహోపకరణాలను బుధవారం అందజేసింది. ఈ కార్యక్రమానికి భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీ మృణాల్ శ్రేష్ఠ, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండగా నిలిచిన 'నవ లిమిటెడ్' యాజమాన్యంఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధుల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన వస్తువులను అందజేసిన నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని అభినందించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో సంస్థ ముందుండటం శుభపరిణామమని కొనియాడారు. సంస్థ డి.జి.ఎం (ఫైనాన్స్) శ్రీ ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ.. గత 46 ఏళ్లుగా విద్య, వైద్యం, జీవనోపాధి రంగాల్లో 'నవ' అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు.కృతజ్ఞతలు తెలిపిన ఆశ్రమ నిర్వాహకులుఆశ్రమ ప్రెసిడెంట్ శ్రీమతి సరోజ మాట్లాడుతూ.. వృద్ధుల ఇబ్బందులను నవ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి.. వంట సామాగ్రితో పాటు దోమతెరలు, దుప్పట్లు, కండువాలను తక్షణమే అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ సి.ఎస్.ఆర్ మేనేజర్ సి.హెచ్ శ్రీనివాసరావు, శ్రావణ్, సాయి, సంస్థ సిబ్బంది మరియు ఆశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయాలి

- క్యాబినెట్ నుండి మంత్రి బండి సంజయ్ ను బర్త్ రఫ్ చేయాలి.
- పట్టణ చౌరస్తాలో ఆందోళన చేపట్టిన గులాబీ నేతలు.
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి.

**డిడి9వార్త / రామగుండం మే 14:**

గోదావరిఖని: మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఉన్మాది బండి సాయి భగీరథ్ ను వెంటనే పోలీసులు అరెస్టు చేసి కటకటాలకు పంపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సాయి భగీరథ్ చిత్ర పటానికి చెప్పుల దండ వేసి చెప్పులతో కొట్టారు. అలాగే కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటం పై షేమ్ షేమ్ అంటూ గీతలు గీశారు. ఈ సందర్భంగా పోలీసులకు పార్టీ శ్రేణులకు మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి బండి సాయి భగీరథ్ చేస్తున్న అకృత్యాలను బండి సంజయ్ తన పదవిని ఉపయోగించుకొని కాపాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా అదే బాలిక కుటుంబం పై హనీ ట్రాప్ ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రధానమంత్రి కి సీఎం రేవంత్ రెడ్డి లొంగిపోయాడని, దీంతో సాయి భగీరథ్ ను సిట్ విచారణ పేరుతో బెయిల్ కు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నారని పేర్కొన్నారు. కేసును తారుమారు చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. భగీరథకు అరెస్టు చేసి రాష్ట్రంలో ఉన్న మహిళలకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పర్స స్వాతి, జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూర్ల వంశీకృష్ణ, బొట్ల పోచం, కృష్ణస్వామి, కొండ సురేష్, పోయిల రవి, ఉదయ్, శైలజ, కుమారి, రజిత, ఇంద్ర, భాగ్యలక్ష్మి ,సరోజన, ధరణి, అనసూయ ,అశ్విని .తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేటకు హార్టికల్చర్ కళాశాల తీసుకొచ్చిన ఎమ్మెల్యే జారె

- ఎన్నికల హామీ నిలబెట్టుకున్న ప్రజాపెన్నిధి

**అశ్వారావుపేట:మే 13 ( డిడి9 వార్త)**

అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం సమీపంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు హార్టికల్చర్ కళాశాలను అశ్వారావుపేటకు తీసుకొచ్చినట్లు తెలిపారు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావించి నిరంతర కృషి ఫలితంగానే ఈ కళాశాల మంజూరు సాధ్యమైందన్నారు

ఈ హార్టికల్చర్ కళాశాల ప్రారంభోత్సవం రేపు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా ఘనంగా జరగనుందని తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల రైతులు వ్యవసాయ అధికారులు వ్యవసాయ నిపుణులు హాజరుకానున్నారని చెప్పారు

అదేవిధంగా వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి ఆధునిక సాగు విధానాలు రైతుల ఆదాయ వృద్ధికి సంబంధించిన అంశాలపై రేపు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుతో అశ్వారావుపేట ప్రాంత యువతకు నాణ్యమైన వ్యవసాయ విద్య అందుబాటులోకి రావడంతో పాటు రైతులకు సాంకేతిక పరిజ్ఞానం మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి భాస్కర్, డి సి సి బి డైరెక్టర్ నిర్మల పుల్లారావు, తుమ్మ రాంబాబు, కొయ్యల అచ్యుతరావు, పైడివెంకటేశ్వరరావు, అశ్వారావుపేట సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి. సత్యనారాయణ, కెవిసత్యనారాయణ, చిన్నశెట్టి.యుగంధర్ రైతు ప్రతినిధులు వ్యవసాయ అధికారులు ఆయిల్ ఫ్యాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా

**బోనకల్,మే13,(డీడీ9 వార్త):**

గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ఆసుపత్రిలో ప్రారంభమైంది. జిల్లా వాక్సిన్ మేనేజర్ చింతల రమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీకా నిల్వ కేంద్రాన్ని,రికార్డులను పరిశీలించి సిబందికి తగు సూచనలు తెలియజేశారు ,అనంతరం నిర్వహించిన టీకా కార్యక్రమంను పరిశీలించారు. మండలంలోహాజరైన గర్భిణీలు, బాలింతలకు టీకా ప్రాధాన్యతను వివరిస్తూ 12 రకాల ప్రాణాంతక వ్యాధులనుండి రక్షణకు 11 రకాల టీకాలు వేస్తున్నామని, గర్భిణీలు, చిన్నారులకే కాకుండా కౌమారా దస (1415సం ) బాలికలకు సర్వైకల్ కాన్సర్ నివారణకు హెచ్.పి.వి టీకా వేస్తున్నట్లు తెలిపారు, మండల ప్రజలు నేరుగా తల్లిని గాని / తండ్రిని గాని తీసుకొనివచ్చి బోనకల్ ఆసుపత్రి నందు టీకా వేసుకోవాలని సూచించారు,తమ పిల్లలకు విధిగా టీకా వేంచి సర్వైకల్ కాన్సర్ నుండి రక్షణ పొందాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని వీ స్రవంతి,డాక్టర్ కావ్య, సర్పింగ్ ఆఫీసర్ అనూష, ఫార్మసీ ఆఫీసర్ రాధాలత,ఎ.ఎన్ ఎమ్ సరస్వతి ,ఆశా పాల్గొన్నారు.

## మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలుశిక్ష

**భద్రాచలం , మే 13 , డిడి9 వార్త**

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ వ్యక్తికి జైలు శిక్ష ఖరారు చేస్తూ భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయాధికారి శివ నాయక్ బుధవారం తీర్పు వెల్లడించారు. చర్ల పోలీసు స్టేషన్‌లో 2015లో కొత్తపల్లి గ్రామంకు చెందిన లంజపల్లి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఓ మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో విచారణ ముగియడంతో ఏడాది జైలు శిక్ష, రూ.1000 జరిమాన విధిస్తూ తీర్పును వెల్లడించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ శ్రీనివాస్ వాదనలు వినిపించారు.

# ప్రభుత్వ బోరు ప్రవేటు వ్యక్తి వినియోగం

- నోటీసులు జారీ చేసిన పంచాయితీ కార్యదర్శి

**బోనకల్,మే13,(డీడీ9 వార్త):**

సాధారణంగా ప్రభుత్వ స్థలంలో లేదా ప్రభుత్వ నిధులతో తవ్విన బోరును ప్రైవేట్ అవసరాలకు వాడుకోవడానికి అధికారుల అనుమతి తప్పనిసరి. అనధికారికంగా వాడుకోవడం చట్ట విరుద్ధం.సరిగ్గా ఇదే సంఘటన మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో చోటుచేసుకుంది. సీతానగరం గ్రామంలో ఎస్సీ కాలనీలో 6వ వార్డ్ లో ప్రజల మంచి నీటి సౌకర్యార్థం గతంలో ప్రభుత్వం బోరు ఏర్పాటు చేసి ప్రజలు దాహార్తిని తీర్చేందుకు వినియోగించారు.అనంతరం గత కొన్ని సంవత్సరాలుగా ఆ బోరు నిరుపయోగంగా మారడంతో ఆ చేతి పంపును స్థానికుడు కొమ్మగిరి స్వామి దానికి విద్యుత్ మోటార్ బిగించి తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్నట్లు స్థానికులు గత ఐదు రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ ,ఎంపీడీవోకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. తాము ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించడంలేదని వాపోతున్నారు. కొమ్మగిరి స్వామి స్వయానా గ్రామ పంచాయతీ సర్పంచ్కొమ్మగిరి భిక్షం సోదరుడు కావడం విశేషం....

గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరణ:

ఇదే విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ ని వివరణ కోరగా విద్యుత్ మోటార్ నీ అనధికారకంగా వినియోగించకుంటున్న కొమ్మగిరి స్వామికి నోటీసులు జారీ చేశామని త్వరలో దాన్నీ తొలగిస్తామన్నారు,వీరితో పాటు రోడ్లపై గేదెలు,ఎరువు దిబ్బలు వేసిన వాటిని తొలగించాలని 9మందికి నోటీసులు కూడ ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ పంచాయతీకి సంబంధించిన వాటిని ఎటువంటి అనుమతులు లేకుండా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా

- సరిహద్దు చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో ఎస్సై వెంకన్న

**బోనకల్,మే13,(డీడీ9 వార్త):**

బక్రీద్ పండుగ నేపథ్యంలో,శాంతి భద్రతల పరిరక్షణ,పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా కఠిన నిఘా ఏర్పాటు చేశారు.జిల్లా కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల కేంద్రంలోని సరిహద్దు చెక్ పోస్ట్ మధిర క్రాస్ రోడ్డు చెక్ పోస్టు వద్ద బుధవారం ముమ్మర తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాబోయే 15 రోజుల పాటు కట్టుదిట్టమైన నిఘా ఉంచనున్నట్లు తెలిపారు.అక్రమ పశు రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే పోలీసులకు తెలియజేయాలి తప్ప,ఎట్టి పరిస్థితుల్లో నిందితులపై ప్రత్యక్ష దాడులకు పాల్పడి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని ఎస్సై స్పష్టం చేశారు.

# అంతా నా ఇష్టం అడ్డుకునేది ఎవరూ ? అడ్డు చెప్పేది ఎవరు?

- **నోటీసులకు 'బేఖాతర్'**
- **బాబుల్ రెడ్డి నగర్‌లో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం**
- **అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి యథేచ్ఛగా నిర్మాణం**
- **ప్రధాన రహదారిపై భారీ వ్యాపార సముదాయం**
- **నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న యజమాని**



**రాజేంద్రనగర్, మే 13 డిడి 9 వార్త**

అధికారుల హెచ్చరికలు బూడిదలో పోసిన పన్నీరులా మారాయి.నిబంధనలకు విరుద్ధంగా,కనీస అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై అత్తాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసినా, సదరు యజమాని మాత్రం 'నా ఇష్టం' అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అత్తాపూర్ సర్కిల్ మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ ప్రధాన రహదారిపై వెలుస్తున్న భారీ అక్రమ షెడ్డు నిర్మాణం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది. నిబంధనలు గాలికి వదిలేసి ప్రధాన రహదారి పక్కనే ఒక భారీ వ్యాపార సముదాయానికి సంబంధించి షెడ్డు నిర్మాణం వేగంగా జరుగుతోంది.అయితే ,ఈ నిర్మాణానికి సంబంధించి ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేవని సమాచారం.ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ స్థలంలో నిబంధనలు తుంగలో తొక్కి ప్రణాళికా బద్ధంగా కాకుండా భారీ ఎత్తున రేకుల షెడ్డును నిర్మిస్తున్నారు.

**నోటీసులు ఇచ్చినా ఆగని పనులు**

ఈ అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు అందడంతో అత్తాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపారు.ఇది నిబంధనలకు విరుద్ధమని తేల్చడమే కాకుండా,తక్షణమే పనులను నిలిపివేయాలని ఆదేశిస్తూ యజమానికి లిఖితపూర్వక నోటీసులు జారీ చేశారు.కానీ, అధికారుల నోటీసులను సదరు వ్యక్తి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నోటీసు అందిన తర్వాత పనులు ఆపాల్సింది పోయి, మరింత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తుండటం గమనార్హం.

**ముడుపుల మాయాజాలమా?**

నోటీసులు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారా.? లేక సదరు యజమాని వెనుక రాజకీయ బలముందా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రధాన రహదారిపై ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణం జరుగుతున్నా, పనులు ఆగకపోవడం వెనుక లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు."రోడ్డు పక్కన భారీ షెడ్డు నిర్మిస్తున్నా అధికారులు నోటీసులకే పరిమితం కావడం విడ్డూరం. తక్షణమే కూల్చివేతలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలను కాపాడాలనీ స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి,బాబుల్ రెడ్డి నగర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న ఈ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవాలని, అనుమతులు లేని కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పస్రా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన

# మండల స్థాయి వాలీబాల్ పోటీలు

- **రంగాపురం జట్టు విజేత...**
- **పస్రా, ఎస్సై తాజుద్దీన్**



**గోవిందరావుపేట, మే 13( డి డి 9 వార్త)**

పోలీస్ స్టేషన్ పరిధిలో గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల వేదికగా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ క్రీడలు ఉత్సాహ భరితంగా ముగిశాయి. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ గ్రామాల జట్లు పోటీపడి ప్రతిభ చాటాయి. ఫైనల్ పోటీల్లో రంగాపురం జట్టు ప్రథమ స్థానం సాధించగా, ఇ ప్పలగడ్డ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. గోవిందరావుపేట, ఫ్రూట్ ఫామ్ జట్టుకు కన్సోలేషన్ బహుమతి లభించింది. విజేత జట్లకు పస్రా ఎస్సై తాజుద్దీన్ బహుమతులు ప్రదానం చేశారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కె.కె.న్ సూచనల మేరకు ఈ క్రీడలను నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మద్యం మత్తు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. "మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది...క్రీడలు క్రమశిక్షణ, ఆరోగ్యం, ఉన్నత లక్ష్యాలకు మార్గం చూపుతాయి" అని పేర్కొన్నారు.మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ములుగు జిల్లా స్థాయి పోటీల్లోనూ రాణించి మన మండలానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రత్యేక భోజన వసతి కల్పించారు.

ఈ సందర్భంగా పీడీ ఆదినారాయణ, పీఈటీలు శ్రీనివాస్, కృష్ణలకు సేవల గుర్తింపుగా మెమెంటోలు అందజేశారు. క్రీడాకారులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు భద్రతపై కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

**జనగామ మే 13(డిడి 9వార్త )బ్యూరో**

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత సమావేశంలో జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులు చిలువేరు అభి గౌడ్, డీటీఓ జివిఎస్ గౌడ్‌తో పాటు జిల్లా యంత్రాంగ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అభి గౌడ్ ప్రజల ప్రాణ రక్షణకు సంబంధించిన పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జనగామహన్మకొండ రోడ్డులో మోరీపై ఏర్పడిన ప్రమాదకర గుంతను తక్షణమే మరమ్మతు చేయాలని, వర్షాకాలంలో అది మరింత ప్రమాదకరంగా మారే అవకాశముందని తెలిపారు. అలాగే సోషల్ వెల్ఫేర్ సమీపంలోని యూటర్న్ వద్ద ప్రమాదాలు నివారించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, అక్కడ సరైన లైటింగ్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. చౌరస్తా సిగ్నల్స్ వద్ద పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వైట్ లైన్స్ ఏర్పాటు చేయాలని, సిగ్నల్ సమయంలో వాహనాలు ఆగే విధంగా గుర్తులు వేయాలని మరోసారి గుర్తు చేశారు. జిల్లాలోని పలు రోడ్డు భద్రత సమస్యలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.డీసీపీ రాజా మహేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ARRIVEALIVE" కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతున్నాయని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.







# పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ బోయిన రాజుకు నివాళులు

**జనగామ మే 13(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి పర్యటించారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండబోయిన రాజు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్‌తో పాటు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# డిగ్రీ కళాశాల అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా: సర్పంచ్ పూణేం కృష్ణ

**భద్రాచలం , మే 13 డిడి 9 వార్త**

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, కళాశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక సర్పంచ్ పూణేం కృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బుధవారం కళాశాలలో మూడవ రోజు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి అంశాలపై నిర్వహించిన ఈ సదస్సులో ఆయన 7వ వార్డు సభ్యుడు కావూరి గోపితో కలిసి పాల్గొన్నారు.

**నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి**

ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా తమలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికితీయాలని సూచించారు. అనంతరం వార్డు సభ్యుడు కావూరి గోపి మాట్లాడుతూ.. తాను కూడా ఇదే కళాశాల విద్యార్థిని కావడం గర్వకారణమని, కళాశాల పురోభివృద్ధికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

**సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం**

కళాశాల పట్ల ప్రత్యేక చొరవ చూపుతున్న సర్పంచ్ పూణేం కృష్ణ, వార్డు సభ్యుడు కావూరి గోపిలను ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జాన్ మిల్టన్ శాలువాలతో సత్కరించి, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

